యుగములనుండి నీ కొఱకు కనిపెట్టికొని యుంటిని

అడివి బాపిరాజుగారు బి. ఏ.

(చిన్న కథ)

౧వ భాగము

శ్యావ్యలుడు మహా బలిష్ఠుడు, ఆజానుబాహుడు, ఉన్నత శరీరుడు. ఆతనినవ్వులు వైశాఖమాసంపు మెరుపులు; ఆతని గదాఘాతములు భాద్రపదంపుపిడుగులు; ఆతనిసౌహార్దము కమలదళశీతలము; ఆతని కాముక నిర్ముక్తశరము మృత్యుకుమారీలోచనాంచలము. పవిత్రములగు ఋక్కులరచించిన పర్యాంకార మహాఋషి, కుమారుని గని దస్యమారు డీతడేయని గరువము చెందువాడు.

కలిదంద్రుల ఆశీర్వాదముగొని శ్యావ్యలుడు సింధునదీతరంగముల నావలలోదాటి గాంధారమునకావల నసురదేశమునకు మహాసైన్యముల నడపికొనిపోయినాడు. అసురులు మహానాగరికులు; దేవతలకు విరోధులు. వారికోపము దావానలస్వరూపము. ఆర్యరాజగు శ్యావ్యలుడు గాలిలోనెగురు ఉత్తరీయాంచలములుగల అశ్వవీరులు, మెరుపుల తులలీను అంకుశములగల మావటీలున్న గజముల నెక్కు నాయకుల, హిమవన్నగ ప్రవాహంపువడిని బోవు రథంబులఁబోవు కుమారులనడుపుకొని వచ్చినాడని తెలియగనె అసురులు ఉదయారుణకిరణకాంతులు ప్రసరించు మంచుశిఖరములబోలు కాంతులుగలవారు సైన్యముల సమకూర్చుకొని వచ్చి ఆర్యదళములగవిసిరి.

౨

అసురరాజకుమారిక పాంచర నవయౌవనవతి, పదునెన్మిది వర్షముల ప్రాయంపు పడుచు. కాళ్ళకు ముచ్చెలు దాల్చి కవచము శరీరమునకు తొడిగినది. మూడు ధనువులబల్లెము ముష్టిని బట్టి యుద్ధమునకు తండ్రివెంటనే అరిగినది. ఆమె యందమునకు ఆర్యాంగనలు కేలుమోడ్పవలయునని అసురవీరులతలంపులు. కూడవచ్చు స్ఫురద్రూపులగు నాయకురవీరులు అగ్నిపూజావలంబకులు; జెండవిష్టావిదులు; మేరుపర్వతసానువుల మిలుకరింపు లేతదేవదారుతరుసౌష్ఠవము విడంబించు పాంచరను జూచి పులకరాల నందుచుండిరి.

ఆమె యెక్కిన ధవళాశ్వము తన్ను స్వారిచేయు ఉత్కృష్టవ్యక్తిని దలంచి గరువముగా నమితవేగమున బోవుచున్నది. పాంచర నీలంపుకురులు ఆకాశమున మహావేగంబునబోవు మేఘాల బోలి యామె వదనముం గప్పుచుండ నెడమచేతి చిటికెనవ్రేల నామె యూవాజిని నొత్తిగించుకొనునది.

ఇంతలో నిరు సైన్యములు తలపడినవి. అసురులు దృఢకాయులు, మహాబలులు. ఆర్యులు యుద్ధముల నారితేరిన మగటిమిగల బంటులు. అసురులంత ధవళాంగు లార్యులు కాకపోయినను పసిమి బంగారు చాయల పరిపమొందియుంట రెండుసైన్యములకు సంకులసమరమైనప్పుడు ఆర్యులెవ్వరో అసురులెవ్వరో ఆనంతయు తెలియదయ్యె. పోరు ఘోరమైనది. బల్లెములు, శూలములు, శరములు, ఖడ్గములు, తరవారులు, ముసల ముద్గర గదాద్యాయుధములు పక్షులవలె రివ్వు రివ్వున ఆకాశ సంచలనముచేయుచున్నవి.

పాంచర తండ్రి ప్రక్కనే యుండి తండ్రిని తన్ను కాపాడుకొనుచున్నది. అసురార్యయుద్ధనాయకులిర్వు రంత యుద్ధాన మార్కొనిరి.

౩

యుద్ధ మారంభమున నుండియు శ్యావ్యలుడు మేఘాలను చొచ్చి వచ్చు గాలి ప్రవాహమువలె పొగమంచు చీల్చి పోవు సూర్యకిరణంబువలె శంఖమొత్తుచు నమితవేగమున ఆ అసుర సైన్యములఁ జొచ్చి నాయకుల ఘనముగ పోరాటమున నోడించుచు చెండాడుచు గాయములనందుచు మోదుగపూవులసరించినట్లు రక్తధారలు స్రవించుచున్నను లెక్కచేయక ముందుకు తనరథము తోలించుకొనుచుండ అసుర నాయకుడు వచ్చి తన్నుదాకినాడు.

వృద్ధుడైనను హిమగిరిశిఖరమువలెనున్న యాతని వీరత్వమును శ్యావ్యలుడు శ్లాఘించుచు యుద్ధమొనర్చెను. శ్యావ్యలుని తీక్ష్ణంపు చూపులతో తళుక్కురని మెరసినది. తండ్రికి చక్ర రక్షకురాలుగా ప్రక్కనుండి తన్ను తదేకదీక్షతో గమనించు పాంచర నాతడు చూచినాడు. బాణములు గుప్పుచునే యూత డామెను రెప్పవాల్పక చూచుచు యుద్ధమొనరించుచుండెను. వారిచూపులు నొండొంటితో మిశ్రమైనవి. వారిహృదయము లేలనో కొట్టుకొన్నవి.

ఇంతలో అనేకాసురసైన్యములు ఆర్యసైన్యములు తమ తమ రాజులకాపాడుకొన ముందుకు వచ్చినవి. పాంచర పకపక నవ్వి ఈనాటికి నాపనో నాయకుని కనుగొంటిని. 'ఓ ఆర్యకుమారుడా! నే నీయుద్ధమున కడతేరకమునుపు రక్తంపుధారల నాకడకురమ్ము; నాబాహుబలము చవి చూచెదవుగాక!' అని యామె సంగీతస్వనముల కేక వేసినది.

౪

'ఓదివ్యసౌందర్యగాత్రీ! విజయుడనై యుద్ధమునగెల్చి నిన్ను నేను వేదభూములకు గొనిపోయి వివాహమాడుదును. ఇదిగో వచ్చుచున్నాను.' అని గంభీరస్వనముల నాతడు మారుపల్కినాడు. ముండ్ల

డొంకలవలె, విడల్చుకొని పోవు అడవివృషభమువలె, మహాప్రవాహమున కెదురీదు ఏనుగువలె, నాతడు నరుకుచు, ఖండించుచు, త్రోయుచు విరిగిన రథంబునుండి డిగ్గురికి పాంచర గుఱ్ఱంబుకడకు పోయినాడు. కరవీరకుట్మలాధరకాంతుల నవ్యజ్యోతిరింగణాక్షులు మెరయుచులీన తనబల్లెముతో శ్యావ్యలుని పాంచర గవిసినది. తనపలక నామెధాటికి అడ్డుపెట్టుచు ఇంద్రునివలె బలవంతుడును అశ్వినీకుమారులవలె అందగాడును సవితృనిబోలి కాంతిమంతుడును అగు శ్యావ్యలుడు ఆమె చేయు గాయముల లెక్కగొనక అశ్వమునుండి ఆమెను దిగిచి బిగ్గ కౌగలించుకొనియెను.

ఆమె మహాసంతోషమున అతని దృఢబాహువుల నిరికికొని పోయి ఆతనిని తనవీరులు చూచుచుండ తండ్రినివ్వెరగంది కనుగొన 'నాహృదయేశ్వరా! ఎన్ని నాళ్లకు నిన్నుకనుగొంటిని. నాహృదయమును ఆత్మను సర్వస్వము, ఇదిగో, నీకు ధారపోయుచున్నా'నని ఆతనిమోము వంచి అధరము తనివితీర ముద్దుగొనియెను. ఆపవిత్ర చుంబనమే వారి ఆత్మల నైక్యముచేసినది. వారికి గాంధర్వవివాహమైనది. ఈచిత్రము చూచు సైనికులు నాయకులు ఎల్లరు యుద్ధముమాని జయజయధ్వానములు పలికిరి. కాని ఆఉత్తరక్షణముననే వారా రక్తమయరణరంగమున బహుగాయముల నందియుంట నాఆలింగనముతోడనే నిర్జీవులై క్రిందబడిపోయిరి. హాహాకారములెల్లెడలను బయలుదేరినవి.

౨ వ భాగము

అహమ్మదాబాదు కాంగ్రెసున కాంధ్రదేశమునుండి ప్రేక్షకులుగా పోయిన వారిలో వైకుంఠరావొకడు తనస్వగ్రామమునుండి బయలుదేరి బెజవాడ సికందరాబాదులమీదుగా ఎల్లోరా అజంతా సాంచిమొదలగు పుణ్యస్థలములదర్శించి ఉజ్జయినినుండి అహమ్మదాబా దతడు స్నేహితులతో చేరినాడు. అఖిలభారతీయ మహాసభయొక్క అఖండోత్సవము, మాతృదేశము నిజరూపసాక్షాత్కారమిచ్చుదానిని, ప్రపంచమునకంతకు సత్యసందేశముల నంపు దివ్యపురుషుడగు మహాత్మా గాంధీమాని నాయకత్వ మిచ్చుదానిని, ఆతడు కన్నుల వైకుంఠముగఁ జూచి ఇంటికిఁ బోయి తానుచేయు అసిస్టంటు సర్జనుపనికి రాజీనామానిచ్చి దేశసేవను చేయ యిరువదియైదేండ్ల ప్రాయముగల వైకుంఠరావు మనస్సున నిశ్చయించినాడు.

చిన్నతనముననే తల్లిదండ్రులు పోయినవారగుట తన్నువివాహమాడుమని బలవంతముచేయువారుకాని ఇక్కడకాదక్కడనుండుమని ఆజ్ఞలనిచ్చువారుకానిలేరు. ముసలిముత్తవతల్లి పెంచి పెద్దవానినిచేసి చెన్నపట్టణమున బి.యే.లో కృతార్థుడయినవెనుక వైకుంఠరావుఇంగ్లీషు వైద్యకళాశాలలో చదువుచున్నప్పుడుముక్కలిగొప్పదగు తనఆస్తియంతయు వైకుంఠరావునకిచ్చి వైకుంఠమునకేగినది. మనుమనిమాటలే ఆమెకు వేదాక్షరములుగా నుండునవి. అందుకని ఆమె ఆతడేమన్న దానికి సరేయని ఒప్పుకొనుచుండెను. జబ్బపుష్టిగలిగి పొడగరియై పచ్చని దబ్బపండు ఛాయకలిగిన వైకుంఠరావు చిన్నతనముననుండియు అన్నివిధములగు నాటలయందునుఆరితేరి బంగారుపతకములువెండికప్పులు బహుమానంగొనువాడు. ఫుట్బాలులోగాని, క్రికెట్టు, టెన్నిసు, హాకీఆటలలో వైకుంఠరావున్నాడని తెలియగనె ఆరోజు టిక్కట్లన్నియు అయిపోయి ప్రేక్షకుల సంఖ్య స్థలముపట్టకనుండునది.

౨

అహమ్మదాబాదు కాంగ్రెసైనవెనుక నాతనిస్నేహితులు వెనుకకు బోదమన్నను పోనీక వారినందరిని ఆతడాబూశిఖరమునకు గొనిపోయెను. వారందరు దిలావరా దేవాలయములు చూచి యింటికివచ్చుచుండ చీకటిపడినది. దారితప్పికొండదిగువ లోయలలోనికిఁ బోవు బాటబడి పోసాగిరి. అయ్యో, దారితప్పితిమని మరలవెనుకకు పోవుచుండ ఇంతలో గాండ్రుమని యొక బెబ్బులి భయంకరముగ నరచినట్లు వినవయినది. ముందుకుపోవుచు చటాలున నాగిరి. అప్పుడే మన వారందరట్లనే నిలబడిపోయిరి. మోటారుకారు లాంతర్లవలె కన్నులు జ్వలింప గుర్రుపెట్టుచు నా మువ్వన్నెమెకము తోకచివర గాలిలో నాడించుచు అట్లనే నిలిచిపోయినది. ముందు అయిదుగురు క్రొత్తపురుషులు, వెనుక వైకుంఠరావు [illegible] నిలిచియుండిరి. అందరి గుండెలు టట టట సమ్మెటల పెట్టులవలె కొట్టుకొనసాగినవి. అప్పుడు వైకుంఠుని కన్నులు మిణుమిట్లుగొలిపినవి. దిట్టమగు కొమ్మవిరిచిన చేతికర్ర పైకెత్తి గబగబ యాతడు ముందున్న యాక్రొత్తపురుషుల నిరువురగడచి కొంతదూరమేగి యాకర్రను నేలనువేసికొట్టి హుంకృతిని నిర్భయముగ నరచెను. పిడుగువంటి యాకేకవిని యాతని రూపుమాచి ఆమెకము ఇట్టేపలాయనమైనది. అందరికిని ఒడలుజలదరించి గుండెలపైనుండి పెద్దరాయి తీసినట్లయినది.

వైకుంఠరావు స్నేహితులును ఆ క్రొత్తవారలును త్వరితముగ వచ్చి అబూపట్టణము చేరబోవుచుండ ఇంతలో ఒకభిల్లులమూకవచ్చి వారిని చుట్టుముట్టి ఉన్నధనమంతయును కట్టినబట్టలను అచ్చటనుంచమని బెదరించిరి. వైకుంఠునితోపాటు ఆక్రొత్తపురుషులలో బాలకుడు వారితో యుద్ధమునకు బయలుదేరెను. వైకుంఠుడాతని వెనుకకు త్రోచి నల్గురయిదుగురు భిల్లుల నవలీలగ దూరమునకు గిరవాటువైచినాడు. వారప్పుడీతని గాంధిటోపిమాచి 'ఓరే వీరు గాంధిగారి శిష్యులురా. మనము వీరినేంజేయకూడదురా' యని పారిపోయిరి.

3

నాల్గుదినములైనవెనుక వైకుంఠరావుస్నేహితులతో అబూస్టేషను చేరెను. బొంబాయికి రెండవతరగతి టిక్కట్లగొని డిల్లీమెయిలు కొరకై కనిపెట్టికొనియుండిరి. బండివచ్చినది. త్వరితముగ వారు రెండవతరగతి పెట్టెలఁ జూచిరి. అన్నియు క్రిక్కిరిసియున్నవి. ఇటుపరువెత్తిరి; అటుపరువెత్తిరి. వైకుంఠరావునకు మితిమీరిన కోపమువచ్చినది. ఈలవేయుగార్డును పట్టికొని గబుక్కున వెనుకకు తిప్పికొని 'అయ్యా! నమస్కారము. మేము రెండవతరగతి టిక్కట్లుకొన్నాము. స్థలము అణుమాత్రము లేదు. మొదటితరగతి ఎక్కుచున్నాము. నల్గురము. నమస్కా

ము.' అని యాగార్డు తెల్లబోయి చూచుచుండ మొదటితరగతికి డబ్బునిమి షమున వెడలిపోయెను.

గుమ్మము కడ నొక పార్శీబాలుడు చేతికఱ్ఱతో నిలువబడి యుండెను. వైకుంఠరావు 'క్షమించుడు' అని ఎక్కబోయెను. బండి కదలినది. ఆబాలుడు కన్ను లెఱ్ఱవడ 'వీలులేదు' అనిచేయిఅడ్డముపెట్టి నాడు. నవ్వుచు వైకుంఠరావాబాలుని చేయి యవలీలగ తలుపునుండి తీసివేయుచుండ ఆబాలుడు కుడిచేతికఱ్ఱతో వైకుంఠుని తలపై క్షమితవే గమున సత్వముతో తాడన మారంభించినాడు. స్నేహితుల బండిని వేలా డుచుని వైకుంఠుడు ఎడమచేతినె త్తి కఱ్ఱదెబ్బల నాపుకొనుచు బండి లోనికి ఆబాలుని త్రోసికొనిపోయి ఆతని చేతికఱ్ఱలాగి అవలకు గిర వాటువైచి యాబాలుని యెత్తికొనిపోయి రొమ్ముకు సోఫాపై కూర్చుండ బెట్టి పోవుచుండ యాబాలునిటోపీ యూడిపడిపోయినది.

౪

రష్టంజీ మెనక్జీ కోటీశ్వరుడు; గొప్పవర్తకుడు. ఆతని సుందర భవనము మాడంతస్తులది; బొంబాయి నగరమునముఖ్యస్థలమున నుండు నది. మెనక్జీ కోటీశ్వరునితనయయగు బకావలీకన్య పాటలనాటల శోభిల్లిపోవుచుండెను. బకావలీకన్య అమితరూపవతి. పార్శీకన్య లందరిలో చక్కలలోని కేంజువలె వెలిగిపోవుచు అనేకుల పార్శీ యువకుల హృదయముల ప్రక్కలు గావించినది.

ఆబూ పట్టణమున వారికొక పెద్దమేడకలదు. అహమ్మదా బాదు కాంగ్రెసు అయినవెనుక తండ్రి కుమార్తెలిరువు రొకసారి ఆ బూపట్టణము జనిరి. అక్కడ ఒక సాయంత్రము వాహ్యాళికిం బోయి నప్పుడు రాత్రిపడిపోయినది. మగవీరుడగు బకావలీకన్య పురుషవేషము న సంచరించుట, టెన్నీసు మొదలగు నాటల నాడుట, గుఱ్ఱపుస్వారి చే యుట ఆమెకమితముగనిష్టము. ఈనాడు నామె పురుషవేషముననున్న ది. ఇంతలో ఎట్టఎదుట నొక బెబ్బులి కానవచ్చినది. ఒక యువకుడు దానిని భయపెట్టిపారదోలినాడు. భిల్లులమాక తమ్ము గడియనుండ వెడలగొట్టినాడు.

ఆమెకాతనిపై అమితముగకోపమువచ్చినది. నాల్గుదినములుండి వారు బొంబాయి తిరిగిపోవుటకు స్వంత మోటారుపై స్టేషనుకువచ్చి మొదటితరగతినెక్కిరి. బండి కదలుటకు సిద్ధముగానుండ బెబ్బులిని తోలిన యాయువకుడు బండినెక్కవచ్చుట నామె చూచెను. తన్ను చిన్న పసిపిల్లగానెంచి తాను తరుమనెంచిన పులిని తోలినాడని యా మె యాతని ప్రహరింప సంకల్పించి యడ్డుపెట్టెను. వారిరువురకు సం కుల సమరమైనది. వైకుంఠరావుచేతిని రక్తముస్రవింప నామె యాతని బాదినది.

౫

అప్పుడా బాలుని మోము నవయౌవనవతియు మహాసౌందర్యగా త్రియు నగు నొక బాలిక మోమైనది. ఇరువురు ఒకరినొకరు ఒకనిమేష మాత్రమట్లనె చూచికొనిరి. ఇరువురు ఒక్క త్రుటిలో నొకరి నొకరు పోల్చికొనిరి. 'హా! నాహృదయేశ్వరీ! ఎన్ని యుగంబులైన వెనుక నిను కనుగొంటిని,'యని యాతడువైచ్చస్వనమునబలికి ఆమెను బిగ్గగవుంగలిం చుకొని,తనస్నేహితులు, ఆబాలికతండ్రియగు మెనక్జీ,వెరగంది చూచు చుండ ఆమె కరవీరకుట్మలాధరముల తనవితీర ముద్దుగొనియెను. 'నాథా, ఎన్నియుగములు నీకై పరితపించియుంటినో నేటికి నినుకనుగొ న్నాను. ఇప్పుడైనను విడనాడకుమీ' అని యామె జ్యోతిరింగణాక్షుల వైకుంఠరావును కనుంగొని మోముమోమున చేర్చివేసినది. వారి ఆత్మ లకు దట్టిన ఆమహాపురాతనచరిత్రము ఇతరుల కర్థముగాక, కొన్ని వర్ష ముల క్రిందనుండి మోహించియుండిరనియు యుగములను నది అలంకా రరూపముగా వాడబడినది అని అనుకొనిరి.

వైకుంఠుడన్నిటికి తెగించి కోటీశ్వరుడగు రష్టంజీ మెనక్జీకుమా ర్తెను వివాహమాడెను. బెల్గాం కాంగ్రెసునకు వైకుంఠరావును భార్య యు వెడలివచ్చిరనియు వారు 'సోచెంజర్ల' సభకువచ్చి యుండిరనియు వారావహాత్ముని అమోఘపదంబుల విని తమ లక్షల ఖద్దరు వ్యాపక మునకై వినియోగింతుమని వాగ్దానముచేసిరనియు బొంబాయి క్రానిక లుపత్రిక ప్రకటించినది.

నాటికి నేటికి పాందరయు శ్యావ్యలుడును మరలగలసికొని మహదానందముల నంహచున్నారుగదా!

అమృతాంజనము

సకలవిధములగు నొప్పులకును సంజీవివంటిది

వెల సీసా 1-కి 0-10-0. అన్నిచోట్లను దొరకును

బొంబాయి   అమృతాంజనము డిపో   మద్రాసు